www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
16 సెప్టెంబర్ 2023


# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



ఎస్సీ వర్గీకరణ చేయక పోవడమంటే

## మాదిగలకు ద్రోహం చేయడమే

బీజేపీ మాటలు కోటలు దాటుతున్నాయి. ఆచరణ మాత్రం అడుగు కూడా ముందుకు పడటం లేదని, సాక్షాత్తు ప్రధానమంత్రి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికి నెరవేర్చకపోవడం అంటే మాదిగలకు ద్రోహం చేయడమే

2



## 'విద్యారంగ సమస్యలపై పోరాటం'

విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్ అన్నారు.

3



## వృద్ధాశ్రమం పేరుతో దోపిడీ చేస్తున్న ఘనుడు

- కష్టపడకుండా జల్సాలకు పాల్పడేలా ఉన్న పనితీరు
- పేరు గొప్ప ఊరు దిబ్బ అనేలా వృద్ధాశ్రమం నడిపిస్తున్న ఘనుడు

5



లక్ష్మీదేవీపల్లి

# రిజర్వాయర్ ఇక కలేనా?

- షాద్ నగర్ ప్రజలను నమ్మించి మోసం చేసిన బిఆర్ఎస్.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్".
- షాద్ నగర్ చౌరస్తాలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**షాద్ నగర్,విశాలభారతి:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా షాద్ నగర్ నియోజక వర్గంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పి ఇప్పుడు నియోజకవర్గ ప్రజలను నమ్మించి వంచించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్" విమర్శించారు. శుక్రవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక పోలీసులు వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ శ్రేణులను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు, మహబూబ్ నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ పాలమూరు ఎత్తిపోల ప్రాజెక్టును చేపట్టారని నాగర్‌కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుండి నీటిని తోడి, రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలం లక్ష్మీదేవిపల్లి వరకూ పంపిస్తారని కేసిఆర్ మొదట చెప్పినట్టు గుర్తు చేశారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు 1.5 టి.ఎం.సి చొప్పున మొత్తం 90 టి.ఎం.సి నీటిని ఎత్తిపోయాలనేది ప్రాజెక్టు లక్ష్యం అని అన్నారు. సముద్ర మట్టం నుండి 269.735 మీ. ఎత్తున ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 5

..మిగతా 2 లో



మట్టి మనుషలను విప్లవకారులుగా మలిచిన

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

ఎంసిపిఐ (యు)నాయకులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలోని మట్టి మనుషులను విప్లవకారులుగా మలిచిన మహోన్నత ఘట్టం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యూ) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పేర్కొన్నారు. నాటి వాస్తవిక పరిస్థితులలో ప్రజల విరోచిత పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ఈ పాలకవర్గ పార్టీలను ప్రభుత్వాలను నాటి పోరాట వారసత్వ చైతన్యంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న ఆల్విన్ చౌరస్తాలో ఎంసిపిఐయు నాయకులతో కలిసి ర్యాలీ గా వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంసీపీఐ యు గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రజాకార్ల గుండెలను గోరి కట్టి నైజాం సైన్యాలను మట్టికరిపించి గ్రామాలను విముక్తి చేసి,గ్రామ రాజ్యాలుగా ఏర్పాటు చేసిన ఘనత వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులదన్నారు. దేశంలో స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణలో నిజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా దొరల, పెత్తందారుల,దౌర్జన్యాలకు, దోపిడీ,హత్యాచారాల పీడనకు వ్యతిరేకంగా ఎర్రజెండా పార్టీలు మట్టి మనుషులను విప్లవ వీరులను

..మిగతా 2 లో

సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా

## పండుగలు జరుపుకుందాం

- సంఘటితంగా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుదాం
- షాద్ నగర్ ఏసిపి రంగస్వామి
- వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా శాంతి సమావేశం




5

## గొల్ల కురుమల అభ్యున్నతే ధ్యేయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- చిట్కుల్ గ్రామంలో గొర్రెల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** రాష్ట్రంలోని గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో 11 మంది లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 75 శాతం సబ్సిడీతో రెండు లక్షల రూపాయల విలువైన గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తూ.. గొల్ల కురుమల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన గొల్ల కురుములు అందరికీ



..మిగతా 2 లో



# గొల్ల కురుమల అభ్యున్నతే ధ్యేయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- చిట్కుల్ గ్రామంలో గొర్రెల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** రాష్ట్రంలోని గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో 11 మంది లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 75 శాతం సబ్సిడీతో రెండు లక్షల రూపాయల విలువైన గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తూ.. గొల్ల కురుమల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన గొల్ల కురుములు అందరికీ యూనిట్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మాధవి నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గొల్ల కురుమ సోదరులు పాల్గొన్నారు.



# మట్టి మనుషులను విప్లవకారులుగా మలిచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**ఎంసిపిఐ (యు)నాయకులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలోని మట్టి మనుషులను విప్లవకారులుగా మలిచిన మహోన్నత ఘట్టం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యూ) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పేర్కొన్నారు. నాటి వాస్తవిక పరిస్థితులలో ప్రజల విరోచిత పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ఈ పాలకవర్గ పార్టీలను ప్రభుత్వాలను నాటి పోరాట వారసత్వ చైతన్యంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న ఆల్విన్ చౌరస్తాలో ఎంసిపిఐయు నాయకులతో కలిసి ర్యాలీ గా వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షుతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంసీపీఐ యు గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రజాకార్ల గుండెలను గోరి కట్టి నైజాం సైన్యాలను మట్టికరిపించి గ్రామాలను విముక్తి చేసి,గ్రామ రాజ్యాలుగా ఏర్పాటు చేసిన ఘనత వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులదన్నారు. దేశంలో స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణలో నిజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా దొరల, పెత్తందారుల,దౌర్జన్యాలకు, దోపిడీ,హత్యాచారాల పీడనకు వ్యతిరేకంగా ఎర్రజెండా పార్టీలు మట్టి మనుషులను విప్లవ వీరులను తయారు చేసిన పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు.కష్ట జీవుల,కార్మికుల,రైతు కూలీల రక్తంతో తడిపి ఎరుపెక్కిన చరిత్ర వీరా తెలంగాణ సాయుధ పోరాటమన్నారు.సెప్టెంబర్ 17ను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ తమ రాజకీయ ప్రయోజనాలను అడ్డుపెట్టుకుని అవకాశ వాదాన్ని ప్రదర్శిస్తున్నారు. బిజెపి దాని మత సంస్థలు పటేల్ సైన్యాల విజయమని విమోచనాన్ని ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి పూనుకుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు దఫాలు అధికారంలో కొనసాగుతూ ఆనాటి ప్రజల చరిత్రను పాఠ్యాంశాలలో కాని, వాస్తవాన్ని ప్రజలకు చెప్పడంలో విఫలమైందన్నారు. సెప్టెంబర్ 17ను సంవత్సరం పాటు జాతి సమాఖ్య దినంగా జరుపుతున్నామని అన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలక వర్గాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతపరమైన, అవకాశవాద పరమైన విధానాలకు అవలంబించే దానికి ప్రజలు గమనిస్తున్నారు. నాటి వాస్తవిక ప్రజల విరోచిత పోరాట చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ సహాయ కార్యదర్శి టీ అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుకన్య,వి. తుకారాం నాయక్,రాష్ట్ర కమిటీ పల్లె మురళి,అంగడి పుష్ప,ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘ నాయకులు బి.విమల, జి.శివాని,జి.లలిత,అరుణ,పార్టీ డివిజన్ నాయకులు నర్సింగ్ ఇషాక్,శంకర్,శ్రీనివాస్ ఎంవై. కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవీపల్లి రిజర్వాయర్ ఇక కలేనా?

- షాద్ నగర్ ప్రజలను నమ్మించి మోసం చేసిన బిఆర్ఎస్.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్".
- షాద్ నగర్ చౌరస్తాలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**షాద్ నగర్,విశాలభారతి:**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా షాద్ నగర్ నియోజక వర్గంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పి ఇప్పుడు నియోజకవర్గ ప్రజలను నమ్మించి వంచించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్" విమర్శించారు. శుక్రవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక పోలీసులు వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ శ్రేణులను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు, మహబూబ్ నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ పాలమూరు ఎత్తిపోల ప్రాజెక్టును చేపట్టారని నాగర్‌కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుండి నీటిని తోడి, రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలం లక్ష్మీదేవిపల్లి వరకూ పంపిస్తారని కేసిఆర్ మొదట చెప్పినట్టు గుర్తు చేశారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు 1.5 టి.ఎం.సి చొప్పున మొత్తం 90 టి.ఎం.సి నీటిని ఎత్తిపోయాలనేది ప్రాజెక్టు లక్ష్యం అని అన్నారు. సముద్ర మట్టం నుండి 269.735 మీ. ఎత్తున ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 5 అంచెల్లో ఎత్తిపోసి 670 మీటర్ల ఎత్తున ఉన్న లక్ష్మీదేవిపల్లి జలాశయానికి నీటిని చేరుస్తారని ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5 లిఫ్టులు, 6 జలాశయాలూ నిర్మిస్తారని ప్రభుత్వం గతంలో చెప్పిందని అన్నారు. రూ. 35,200 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టుకు 2015 జూన్ 10న తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మిస్తారని మొదటి దశలో మొత్తం నీటిని తరలించడానికి పంపు హౌసులు, జలాశయాలు, పైపులైన్లు, కాలువలు, సొరంగాలు నిర్మించి, తాగునీటి అవసరాలూ తీర్చుతామని చెప్పి గత 8 సంవత్సరాలుగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని హామీలు గుప్పించి నేటివరకు కనీసం భూమిని కూడా సిద్ధం చేయలేదని అదేవిధంగా నిధులు కూడా కేటాయించలేదని విమర్శించారు. ఆ తర్వాత 12 లక్షల ఎకరాలకు పైగా నీళ్లు అందిస్తామని కనీసం బిందెడు నీళ్లు కూడా అందించలేదని అన్నారు. మొదటి నుండి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణంపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. పక్కనే ఉన్న జూరాల వదిలేసి శ్రీశైలం అన్నప్పుడే అనుమానాలు బలపడ్డాయని ఆ తర్వాత గోదావరి నీళ్లు ఇస్తామని అంటున్నారని తన అనుమానాలు వ్యక్తం చేశారు.ఇప్పుడు ఐదు రిజర్వాయర్లు పూర్తిచేసి ఆరో రిజర్వాయర్ లక్ష్మీదేవి పల్లిని నిర్వీర్యం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్ కాలయాపన చేస్తూ అభివృద్ధిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సిడబ్ల్యుసి సమావేశాలు బహిరంగ సభ ఏర్పాటు చేస్తుండడంతో ముఖ్యమంత్రి కావాలని ఆదరాబాదరగా ఎత్తిపోతల పథకానికి సంబంధించి మోటర్ ట్రయల్ రన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇదో పెద్ద నాటకం అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణాన్ని కూడా మరోసారీ తెరపైకి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు తెచ్చారని అనుమానాలు వ్యక్తం చేశారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రయత్నించినా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటుందనీ, ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నియోజకవర్గంలో విజయ డంకా మ్రోగిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో కె.చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రఘు, తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయక పోవడమంటే మాదిగలకు ద్రోహం చేయడమే

**ఎమ్మార్పీఎస్ కేశంపేట మండలాధ్యక్షులు చిర్ర శ్రీను మాదిగ**

**షాద్ నగర్, విశాలభారతి:** బీజేపీ మాటలు కోటలు దాటుతున్నాయి. ఆచరణ మాత్రం అడుగు కూడా ముందుకు పడటం లేదని, సాక్షాత్తు ప్రధానమంత్రి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికి నెరవేర్చకపోవడం అంటే మాదిగలకు ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ కేశంపేట మండలాధ్యక్షులు చిర్ర శ్రీను మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మూడవ రోజైన శుక్రవారం దీక్ష కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..

30 ఏళ్లు మద్దతు పలికి చేతుల్లోకి అధికారంలోకి రాగానే వర్గీకరణ గురించి పట్టించుకోకపోవడం బిజెపి అవలంభిస్తున్న నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.పార్లమెంట్లో సంపూర్ణ మెజార్టీ కలిగి ఉండి త్రిబుల్ తలాక, 370 ఆర్టికల్ రద్దు, ఈబిసి రిజర్వేషన్ బిల్లు, ఢిల్లీ పరిపాలన బిల్లు వంటి ఎన్నో అంశాల మీద



పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకున్న బిజెపి ఎస్సీ వర్గీకరణ మాత్రం విస్మరించి మాదిగల బతుకుల్లో చీకటిని నింపిందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇవ్వని ఎన్నో సమస్యలను పార్లమెంట్ ద్వారా పరిష్కరిస్తున్న బిజెపి 30 ఏళ్లుగా ప్రతి ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చిన వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం ఎందుకు ముందుకు రావడం లేదో ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశంలో ఉన్న కోట్లాదిమంది మాదిగ ప్రజలు బిజెపికి శాశ్వతంగా దూరమవుతారన్నారు.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తీరాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణయ్య, రామచంద్రయ్య, చిన్న మల్లయ్య, నరసింహులు, చిర్ర యాదయ్య, ఆర్.నరసింహులు, సి.మహేష్, ఆర్.శీను, జువ్వు చంద్రయ్య, పి.వెంకటయ్య, వరుణ్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ నగర్ పేదలకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- పట్టాలు ఎన్నేండ్లకు ఇస్తారో మంత్రి సబితమ్మ చెప్పాలి
- డబుల్ బెడ్ రూమ్స్ డ్రా కాదు.. మంత్రుల డ్రామాలు
- లక్షల్లో దరఖాస్తులు వస్తే 25వేల ఇండ్లు ఇస్తరా?
- గడప గడపకు బీజేపీ' లో అందెల శ్రీరాములు ఫైర్

**మహేశ్వరం, విశాల భారతి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లక్షల్లో దరఖాస్తులు వస్తే కేవలం మొదటి విడత 11,700, ఈ నెల 21న 13,300 డబుల్ బెడ్ రూమ్స్ ఇచ్చి చేతులు దూలుపుకుంటున్నారని మహేశ్వరం బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమాన్ని శ్రీరాములు కొనసాగించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి... ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికీ పాద యాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ నగర్ వాసులకు ఇండ్ల పట్టాలు, ఇండ్ల క్రమబద్ధీకరణ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి ప్రెస్ మీట్ లో ఈ నెల 21 నుంచి రెండో విడత ఇండ్ల పంపిణీ చేస్తామని హంగామా చేస్తున్నారని మండిపడ్డారు. అసలు వచ్చిన దరఖాస్తులు లక్షల్లో ఉంటే 25 వేల ఇండ్లు గ్రేటర్ పరిధిలో ఇచ్చి... ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. వరదసాయం, దళిత, బీసీ బంధు పథకాల మాదిరిగానే ఎన్నికలు అయ్యాక సీఎం కేసీఆర్ చేతులు ఎత్తివేస్తారని విమర్శించారు. వచ్చే బీజేపీ ప్రభుత్వంలో వెంటనే ఎన్టీఆర్ నగర్ వాసులకు ఇంటి క్రమబద్ధీకరణ పట్టాలు అందిస్తామని శ్రీరాములు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, సిద్దూ ముదిరాజ్ సహా మహిళా మోర్చా లీడర్లు పాల్గొన్నారు.



# కాగితపు రహిత పాలన

**- ఓయూ వీసీ రవీందర్**

**ఓయూ,విశాలభారతి:** కాగితపు రహిత పాలన అందించే దిశగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ముందడుగేసిందని, యూనివర్శిటీ చేపట్టిన సంస్కరణలల్లో భాగంగా కళాశాలల అనుబంధ గుర్తింపు విధానాన్ని పూర్తి స్థాయి ఆన్ లైన్ ప్రక్రియను ప్రవేశపెట్టిందని, యూనివర్శిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ యూఎంఎస్ ను మరింత ఆధునీకరించి, ఆన్ లైన్ అఫిలియేషన్ ప్రక్రియను రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మినారాయణతో కలిసి శుక్రవారం ఓయూ వీసీ ప్రో.రవీందర్ ప్రారంభించారు. ఈ ప్రక్రియ ద్వారా సులువుగా అనుబంధకళాశాలల గుర్తింపు ప్రక్రియ పూర్తవుతుందని ఈ సందర్భంగా వీసీ అన్నారు. వ్యక్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ ద్వారా అనుబంధ కళాశాలల గుర్తింపు పునరుద్ధరణ చేయటం ద్వారా కచ్చితత్వం,పాదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని చెప్పారు.మానవ వనరుల అవసరం కూడా తగ్గుతుందని, బారులు తీరు దరఖాస్తులు చేసుకోవాల్సిన బాధకు విముక్తి లభిస్తుందని వివరించారు. కాలేజ్ లకు కేటాయించిన లాగిన్, పాస్ వర్డ్ ద్వారా ఆన్ లైన్ అఫిలియేషన్ ప్రాసెస్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని వివరించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా నిబంధలకు అనుగుణంగా ఉన్న కళాశాలలకు వెంటనే గుర్తింపు ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. నూతన విధానాలకు అనుగుణంగా మానవవనరులకు నైపుణ్యాలు అందించాలని, అవసరమైతే శిక్షణ ఇవ్వాలని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ సూచించారు.వీలైనంత వరకు మానవ వనరుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా యూనివర్శిటీ నుంచి కళాశాలలు, విద్యార్థులకు నాణ్యమైన సేవలందించేలా వ్యవస్థను మరింత ఆధునీకరిస్తున్నామని వివరించారు.ఓయూ అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య శ్రీనగష్ మాట్లాడుతూ. ఆన్లైన్ లో డాటా నమోదు చేసి, రుసుం చెల్లిస్తే అకడమిక్ ఆటిల్ సెల్ అఫిలియేషన్ విభాగం అనుమతులు మంజూరు చేస్తుందని వివరించారు. యూజీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల అనుబంధ గుర్తింపు ప్రక్రియ సులభతరమవుతుందని స్పష్టం చేశారు. ఫార్మ్ డి, డిఫెన్, మేనేజ్ మెంట్ కోర్సులతో అనుబంధ గుర్తింపు ఆన్ లైన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ లోనే జరగనుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో యూఎంఎస్ డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసులు, అకడమిక్ ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్ రావు, డాక్టర్ రమేషన్ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీలో అభివృద్ధి సాధించాలి

- ఓయూ మాజీ విసి రాంచంద్రం
- జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పురస్కరించుకొని ఇంజనీరింగ్ ప్రొఫెసర్లకు డాక్టర్ విశ్వేశ్వరయ్య స్మారక అవార్డు 2023 ప్రధానం

**ఓయు,విశాలభారతి:** డాక్టర్ విశ్వేశ్వరయ్య చూపిన బాటలో నేటి ఇంజనీర్లు, విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీలో అభివృద్ధి సాధించాలని అనురాగ్ యూనివర్సిటీ వీసీ మాజీ ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రో. ఎస్. రామచంద్రం అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పురస్కరించుకొని భారతరత్న డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య 162 వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఇంజనీర్స్ మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటి అత్యున్నత శిఖరాలను అవరోధించి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించిన నిర్మాణాలు నేటికీ అవి చెక్కుచెదరలేదన్నారు అన్నారు. జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ మరియు రిజిస్ట్రర్ ప్రొ. మంజూరు హుస్సేన్ మాట్లాడుతూ. విశ్వేశ్వరయ్య భారత దేశంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, త్రాగునీరు పథకాల ద్వారా జల వనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరు పొందాయని ఆయన అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ప్రసంగిస్తూ డాక్టర్ విషేశ్వరయ్యకు మన దేశంలోని 8 యూనివర్సిటీలు డాక్టరేట్లను ప్రధానం చేసిందని ఆయన సేవలను నేటి యువతరం మరువరాదని అన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్స్ మరియు డీన్ ప్రొ. గడ్డం. మల్లేశం సివిల్ ఇంజనీరింగ్ రంగంలో గత 33 సంవత్సరాలుగా సేవలందిస్తున్న నాంపల్లి లోని కమలా నెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ కు ఈ ఏడాది భారతరత్న డాక్టర్ ఎం విశ్వేశ్వరయ్య స్మారక అవార్డు 2023ను అనురాగ్ యూనివర్సిటీ వీసీ ప్రొ. రామచంద్రం శాలువా,పూలమాల,జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల రాష్ట్ర శాఖ కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అత్తర్ అలీ,ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞలత ఎస్ రామకృష్ణ శాస్త్రి, కాష్మోని శ్యామ్ రావు ముదిరాజ్ తో పాటు ప్రొఫెసర్లు,యూనివర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని ప్రసంగించారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు భేష్

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**మహేశ్వరం, విశాల భారతి:** మహేశ్వరం జోన్ పరిధిలో ఇబ్రహీం పట్నంలో కొత్తగా నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, శాంతిభద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందంజలో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నడుం బిగించిందని పేర్కొన్నారు. అనంతరం రాచకొండ సీపీ చౌహాన్ మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నంలో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు ప్రజలందరూ పాటించాలని డీఎస్ చౌహన్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఇబ్రహీంపట్నం ఏసిపి మరియు పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



# 'విద్యారంగ సమస్యలపై పోరాటం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్ అన్నారు. హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం 20మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్, కార్యదర్శిగా గణేశ్, ఉపాధ్యక్షుడిగా మోహన్, సహాయ కార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా జలేందర్‌తో పాటు ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడతామన్నారు. ఎస్ఎఫ్ఐ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అబ్దుల్లపూర్ మెట్ మండల అధ్యక్షులు షేక్ షావలి, కార్యదర్శి వంశీ, ఉపాధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకులను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలి..

## ప్రజాస్వామ్యబద్ధంగా వారు చేస్తున్న ఉద్యమానికి వీసీ అడ్డుపడటం సరికాదు

**తెలుగు హెడ్ ప్రో. కాసిం**



**ఓయూ,విశాలభారతి:** కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్ తో గత కొంతకాలంగా చేస్తున్న ఉద్యమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల బస్ స్టాప్ లో శుక్రవారం కార్యక్రమం కొనసాగింది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోఉన్న అన్ని కళాశాలల అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయి మద్దతు తెలిపిన ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రో.సి. కాసిం సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అనే పదం లేకుండా చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే విశ్వవిద్యాలయ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి వారి మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అనేక ఏండ్లుగా విశ్వవిద్యాలయాలను నమ్ముకొని పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించటం సరికాదన్నారు.కాంట్రాక్ట్ అధ్యాపకులు అన్ని రకాలుగా క్వాలిఫికేషన్ కలిగి ఉన్నారని,అకాడమీక్ గా, అడ్మినిస్ట్రేషన్ పరంగా అన్ని సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా వారు చేస్తున్న ఉద్యమానికి వీసీ అనుమతించకుండా కనీసం టెంట్ వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటం సరికాదని తెలిపారు. విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల సమస్యలపై వారు నిరసన తెలపటం రాజ్యాంగపరంగా వచ్చిన హక్కని ఆ హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని తెలిపారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి. కాబట్టి రెగ్యులరైజ్ అయ్యేవరకు మీరు ఉద్యమించాలి. ఆ ఉద్యమంలో మీ వెంట నేనుంటా అని ఆయన హామీ ఇచ్చారు. ఒక అధ్యాపకుడిగా అది నా బాధ్యత అని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒకప్పుడు తెలంగాణ ప్రజల గొంతుకగా ఉన్నదని,అదే విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల గొంతును నొక్కి వేయటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. విశ్వవిద్యాలయ బలోపేతానికి కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ చాలా అవసరమని వారు తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యకు సంబంధంలేని కార్యక్రమాలను ఆర్ట్స్ కాలేజీ ఎదుట అనుమతిస్తూ ఉపాధ్యాయులు చేస్తున్న కార్యక్రమాలకు అనుమతి నిరాకరించటం ముమ్మాటికీ సరికాదని వారు తెలిపారు. కావున వెంటనే వీసీ ఉద్యమానికి టెంటు మరియు మైకుకు అనుమతినివ్వాలని కోరారు.ఈ ఉద్యమం ఎన్ని రోజులు జరిగితే విద్యార్థులకు అంత నష్టం జరుగుతుంది కావున వెంటనే ప్రభుత్వం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. సదానంద రెడ్డి పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుధర్నాకు హాజరై ప్రసంగించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మ తేజ, డా. వేల్పుల కుమార్, డా. విజయేందర్ రెడ్డి, డా. సిహెచ్ వెంకటేష్, డా.ఈ. ఉపేంద్రరావు, డా. అశోక్ బసవ, డా. స్రవంతి రెడ్డి, డా. రేష్మా రెడ్డి, డా. ఏ సత్యం, డా. జి వెంకటేశ్వర్లు,డాక్టర్ నరసింహారావు డా. మాధవి, డా. నవీన్ రెడ్డి, డా. ఎం. కిరణ్, తాళ్లపల్లి వెంకటేశం డాక్టర్ ఓ కృష్ణయ్య. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ధర్మ తేజ మరియు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి నడిపించారు.



# సీపీఎస్ సాధనకై పోరాటం

## ఓయూ ఔట సర్వసభ్య సమావేశం

**ఓయూ,విశాలభారతి:** ఔట సర్వసభ్య సమావేశం ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. చాలా కాలంగా యూనివర్సిటీ అధ్యాపకుల పెండింగ్ సమస్యలైన కంట్రిబ్యూటరి పెన్షన్ పథకం (CPS), PRC బకాయిలు, ఇటీవల నిర్వహించిన సీఎఎస్ పదోన్నతులలో జరిగిన అవక తవకలతో పాటు, విశ్వ విద్యాలయ భూముల ఖబ్జా వంటి సమస్యలపై ఔట అధ్యక్షులు ప్రో. బి. మనోహర్, ప్రధాన కార్యదర్శి ప్రో. బి. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సీనియర్ ప్రొఫెసర్లు అప్పా రావు, టీ. కృష్ణారావు, ఏ.వి. రాజశేఖర్, ఎన్. కిషన్, నారాయణ, నతానియల్, ఏ. వెంకట లక్ష్మి, రోజా రాణి ల తోపాటు పలువురు ఆచార్యులు ఎజెండా అంశాలపై మాట్లాడుతూ. జరుగుతున్న అన్యాయాలను, అవక తవకల్ని వీసీ ఏకపక్ష ధోరణి మరియు నిరంకుశత్వాన్ని ఎండగట్టారు. కొంత మందినీ సీనియర్ ప్రొఫెసర్లుగ తమను ఎంపిక చెయ్యకుండా వీసీ ఎలా మిత్ర ద్రోహానికి పాల్పడ్డాడో తమ స్వీయ అనుభవాలను వివరించడంతో సభ్యులకు జరిగిన అవకతవకలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఔట సర్వసభ్య సమావేశంలో ప్రవేశ పెట్టిన తీర్మానాలను సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇటీవల జరిగిన సీఎఎస్ లో అధ్యాపకులకు జరిగిన అన్యాయం పై ప్రాతినిధ్యం చేసిన ఔట అధ్యక్షులని వివరణ అడగడం ను సర్వసభ్య సమావేశం తీవ్రంగా ఖండించింది. దీన్ని వీసీ వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో ఉపాధ్యాయులు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. సర్వసభ్య సమావేశం తీర్మానించింది. సీపీఎస్ అమలుకు కావాల్సిన నిధులను విశ్వవిద్యాలయ అంతర్గత నిధుల నుండి సమకూర్చి CPS ను వెంటనే అమలు చెయ్యాలని, PRC పెండింగ్ బకాయిలను విడుదల చెయ్యాలని, భూముల సంరక్షణకు వెంటనే సమగ్రమైన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయుల వయే పరిమితిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన తీర్మానాలపై వెంటనే వీసీ ప్రతిస్పందించి సానుకూల చర్యలు తీసుకోకపోతే వీసీ నిరంకుశత్వాన్ని పక్షపాత ధోరణి ని వివిధ ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, న్యాయంగా దక్కాల్సిన హక్కులను, వనరులను సాధించేందుకు ఔట తీసుకొనే అన్ని ఆందోళన కార్యక్రమంలో సభ్యులందరు పాల్గొంటామని ఏక ముక్త కంఠంతో తీర్మానం ఆమోదం తెలిపారు.సమావేశంలో డా . టీ. గంగాధర్ డా. యం. రాధా కృష్ణ సంయుక్త కార్యదర్శులు కార్యక్రమం ను సమన్వయం చేశారు. రాజు పాద్యావందన సమర్పణ తో సర్వసభ్య సమావేశం ముగిసింది.



# ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రంగురంగుల విగ్రహాలను నమ్ముకొని పర్యావరణాన్ని పాడు చేసుకోవడం కంటే మట్టి విగ్రహాలను మనం చెరువులో నిమజ్జనం చేయడం వలన పర్యావరణం కలుషితం కాకుండా ఏ ప్రాణికి హాని కలుగకుండా నీరు కూడా కలుషితం కాకుండా అన్ని క్షేమకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మొదటగా ప్రాముఖ్యత ఇవ్వాల్సింది మట్టి విగ్రహాలకేనని కలెక్టరేట్ ఆవరణలో అధికారుల సమక్షంలో ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డిఆర్ఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# జాతీయస్థాయి కరాటే పోటీల్లో జీనియస్ విద్యార్థి ప్రతిభ

**మేడ్చల్,విశాలభారతి:** జాతీయస్థాయి కరాటే పోటీలలో జగన్ గూడా జీనియస్ విద్యార్థి సత్తా చాటారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం జగ్గన్ గూడ గ్రామంలోని జీనియస్ గ్రామర్ స్కూల్ లో జాతీయస్థాయిలో కరాటె పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జె. కిష్టారెడ్డి, ప్రిన్సిపాల్ కల్పనా రెడ్డి,కోచ్ ఎస్ నరేష్ లు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8, 9, 10, 11 వ తేదీల్లో రాజస్థాన్లోని జైపూర్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో కరాటే బోడకోన్ అసోసియేషన్ కి చెందిన విద్యార్థి ప్రతిభ చూపినట్లు వారు తెలిపారు. జీనియస్ గ్రామర్ హై స్కూల్ కి చెందిన 9వ తరగతి చదువుతున్న జీ వైష్ణవి బ్రౌన్స్ మెడల్ సాధించిందన్నారు. ముందు ముందు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# అభివృద్ధి ప్రదాత చంద్రబాబు అరెస్ట్ సరికాదు

- ఏపిలో అపహాస్యమైన ప్రజాస్వామ్యం
- బీజేపి నేత గడిల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** అభివృద్ధి ప్రదాత, సంక్షేమానికి మారుపేరు చంద్రబాబు నాయుడు అని, అలాంటి గొప్ప నాయకునికి అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసిన విధానాన్ని తప్పు పట్టారు. ఇది జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. నవ్యాంధ్ర నిర్మాతగా సాఫ్ట్వేర్ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి సైబరాబాద్ అనే ఒక కొత్త నగరాన్ని ఏర్పాటు చేయడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుల పట్ల ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదు. దశాబ్దాల కాలంగా ప్రజా సేవ చేస్తూ, అభివృద్ధికి నిరంతరం పాటుపడే వ్యక్తి చంద్రబాబు నాయుడు, అలాంటి నాయకుడి పట్ల తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేసి పైశాచిక ఆనందం పొందుతూ జగన్మోహన్ రెడ్డి సైకోల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అప్రజాస్వామిక విధానంతో చంద్రబాబు నాయుడు అరెస్టుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# హకీంపేట్ డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు



**మేడ్చల్,విశాలభారతి:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోవడం అసెంబ్లీలో బిల్ పాస్ చేయడం వెంటనే గవర్నర్కు పంపడం ద్వారా గవర్నర్ బిల్లును ఆమోదించడంతో హకీంపేట్ డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ సీట్లు పంచుకున్నారు. ముఖ్యమంత్రి ఎల్లవేళలా ఉద్దోస్తులందరూ రుణపడి ఉంటామని తెలియజేశారు. గవర్నర్ తమిళసైకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు బాలరాజ్ గౌడ్, డిపో కార్యదర్శి గోపు శ్రీనివాస్, పవన్ కుమార్, సుగుణ చారి, శామీర్ పేట సెక్టార్ ఇంఛార్జి ఎండి మౌలానా, బొట్టు శీను, మహిళలు సుజాత ,పుష్పలత, నవనీత, సంపూర్ణ, సునీత, విద్యా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

05 శనివారం, 16 సెప్టెంబర్ 2023 హైదరాబాద్





విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం వలన 15 రకాల చేతి వృత్తుల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు అన్నారు. ముషీరాబాద్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన చేతివృతి దారులకు దేశవ్యాప్తంగా ఉన్న 30 లక్షల మందికి 13 వేల కోట్ల నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు.



## కల్పనా కాంటేపై చర్యలు తీసుకోవాల్సిందే..

- టీఎన్జీవో హైదరాబాద్‌జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేనీ
- రెండో రోజు మధ్యాహ్నం కొనసాగిన ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, విశాల భారతి:** టీఎన్జీవో హైదరాబాద్‌జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ముజీబ్ ఆధ్వర్యంలో ఎస్టీసీడీటీసీవో యూనిట్‌లో శుక్రవారం ఉద్యోగుల ఆందోళన రెండోరోజు కొనసాగింది. డాక్టర్ కల్పనా కాంటే పై త్వరగా చర్యలు తీసుకోవాలని, ఆమె వేధింపులకు గురి చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపించారు. తెలంగాణ హెల్త్‌డైరెక్టర్‌గడల శ్రీనివాసరావు, కలెక్టర్‌అనుదీప్ తో ఆందోళనకు పర్మిషన్‌తీసుకున్నారు. ఈ సందర్భంగా ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ కల్పనా కాంటే ప్రవర్తనలో ఏ మార్పు లేదని, ఆమె గురువారం నుంచి డ్యూటీకి రావడం లేదని చెప్పారు. గత వారంలో ఒక రోజు డ్యూటీ కి వచ్చి పూర్తి నెల జీతం తీసుకుంటుందని ఆరోపించారు. హైదరాబాద్ కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి కల్పనా కాంటే మీద సమగ్ర విచారణ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మరో ఐదు రోజులు మధ్యాహ్న భోజన ప్రదర్శనం ఉంటుందని, తుది పరి కార్యక్రమం ఏడో రోజు వెలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రడి శ్రీనివాస్, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఖాలీద్ అహ్మద్, బొల్లిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురైషి, గెజిటెడ్ అధికారిని రాణి గారు, గెజిటెడ్ అధికారి శ్రీ.బి. వెంకట్ రెడ్డి గారు, నాలుగో తరగతి నాయకుడు మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, సెంట్రల్ లైబ్రరీ ఉద్యోగులు, మానసిక వైద్యశాల ఉద్యోగులు, ఛాతి వైద్యశాల ఉద్యోగులు, ఆయుష్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## పొంచి ఉన్న ప్రమాదం

- ఆద మరిస్తే అధోగతి
- వినాయక చవితి నిమజ్జనంలో ప్రమాదాలు జరిగే అవకాశం.?
- మరమ్మత్తులు చేయించాలని స్థానికుల విజ్ఞప్తి

**మేడ్చల్,విశాలభారతి:** ఆహ్లాదకరమైన వాతావరణం అంటే అందరికీ గుర్తుకు వచ్చే ప్రదేశం షామీర్ పేట పెద్ద చెరువు జిల్లాలోనే అతిపెద్ద చెరువు దాదాపు దీని విస్తీర్ణం రెండు వేల ఎకరాల వరకు ఉంటుంది ఈ చెరువులో ఇప్పటివరకు ఎంతోమంది పడి చనిపోవడం జరిగింది. ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తొందరగా మరమ్మత్తులు చేయాలి. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాబోయేది వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో ఎంతో మంది పర్యాటకులు, భక్తులు వినాయకుని నిమజ్జనం చేయడానికి కుటుంబాలతో సహా వస్తారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి. ఇలా విరిగిపోయి ఉండటం వల్ల గాలికి అలా పడిపోయే ప్రమాదం ఉంది అదుపుతప్పి పడిపోయి చనిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే దీనిపై అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగలు జరుపుకుందాం

- సంఘటితంగా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుదాం.
- షాద్ నగర్ ఏసిపి రంగస్వామి
- వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా శాంతి సమావేశం.




షాద్ నగర్,విశాలభారతి: సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రజలు శాంతి సామరస్యాలతో సంఘటితంగా వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పర్వదినాలను జరుపుకోవాలని షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) రంగస్వామి సూచించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశం పట్టణ సిఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే వినాయకచవితి పండుగ అత్యంత సామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. ఈవేడుకల్లో యువత శృతి మించకుండా కమిటీ నిర్వాహకులు చొరవ తీసుకోవాలని అన్నారు. మండపాల నిర్వాహకులు ఆయా శాఖల అనుమతితో పాటు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పోలీసు శాఖ సూచించిన పలు అంశాలను కరపత్ర రూపంలో ప్రజలకు అందజేశారు. వీటిని తప్పకుండా పాటించాలని అన్నారు. ముఖ్యంగా సమాజంలో ఐక్యత కోసం కృషి చేయాలని, గల్లి గల్లీలో వినాయకుడు పెడితే ప్రజల సమైక్యత దెబ్బతింటుందని అన్నారు. అందరూ కలిసి ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలందరూ అక్కడ కలుసుకొని గొప్పగా పండుగ జరుపుకుంటారని సూచించారు. వినాయక చవితితో పాటు మిలాద్ ఉన్ నబీ పండగ కూడా ఉండడంతో హిందూ, ముస్లింలు సామరస్యంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. డిజె సౌండ్స్ అనారోగ్యంతో ఉన్నవారికి మంచిది కాదని ఈ విషయంలో కమిటీ నిర్వాహకులు ఆలోచించుకోవాలని చెప్పారు. చట్టం ప్రకారం ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. మండపాల వద్ద అశ్లీల నృత్యాలు, పాటలు నిషేధించబడ్డాయని ఆధ్యాత్మిక చింతనతో ప్రవర్తించాలని ఆదేశించారు. మద్యం సేవించి మండపాల వద్దకు రావద్దని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ మున్సిపాలిటీ నుండి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. నిమజ్జనం కోసం కూడా అన్ని ఏర్పాట్లు మున్సిపాలిటీ చూస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశ్వ హిందూ పరిషత్ నాయకులు బండారు రమేష్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పెద్దఎత్తున వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఉత్సవ కమిటీ తరపున ఎవరికి ఏ సహకారం కావాలన్నా ఎల్లవేళలా కమిటీని సంప్రదించవచ్చని సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్ రెడ్డి అందె బాబయ్య మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వంలా అందరూ కలిసి శాంతియుతంగా పండుగ జరుపుకుందామని కోరారు. మైనార్టీ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, అబ్దుల్ జామి, మహమ్మద్ ఏజాజ్ (అద్దు) అష్రాఫ్ హుస్సేన్ తదితరులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంలా సమాజంలో హిందూ ముస్లింలు కలిసిమెలిసి పండుగలు జరుపుకుంటున్నారని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఒకరికి ఒకరు సహకరించుకుంటామని అన్నారు. పండుగను గొప్పగా జరుపుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని, అంతేకాకుండా గణనాయకులకు స్వాగతం ఏర్పాట్లు కూడా చేస్తామని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ప్రతాప్ లింగం, లక్ష్మీరెడ్డి, ఎస్ఐలు శరత్, దేవిక,వరప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, ప్రతాప్ రెడ్డి, గౌస్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,యుగంధర్, రఘునాథ్ యాదవ్, చెట్లవెంకటేష్, బాబా గోరి, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.







## వృద్ధాశ్రమం పేరుతో దోపిడీ చేస్తున్న ఘనుడు

- కష్టపడకుండా జల్సాలకు పాల్పడేలా ఉన్న పనితీరు
- పేరు గొప్ప ఊరు దిబ్బ అనేలా వృద్ధాశ్రమం నడిపిస్తున్న ఘనుడు
- వృద్ధులను పైశాచికంగా బాధిస్తున్న వైనం

**మేడ్చల్,విశాలభారతి:** పేరుకు అనాధ శరణాలయం అందన కాడికి డొనేషన్లు వసూలు చేసుకోవడం జల్సాలు చేయడం కానీ శరణాలయంలో ఉన్న వృద్ధులను హింసించడం ఇది పేరు గొప్ప ఊరు దిబ్బ అనేలా మాతృశ్రీ అనాధ శరణాలయం నిర్వాహకుల తీరు ఉంది.షామీర్ పేట్ లోని మాతృశ్రీ అనాధ శరణాలయం నిర్వాహకులు వృద్ధులకు సేవ చేస్తున్నామని చెప్పుకుంటూ డొనేషన్లు వసూలు చేస్తూ వారి మంచి చెడు ఏమాత్రం పట్టించుకోకుండా వారి ఇష్టానురాజ్యాంగ వ్యవహరిస్తున్నారు.

శరణాలయంలో ఉన్న వృద్ధులకు టైం కి టిఫిన్ ఉండదు భోజనం ఉండదు పెట్టినప్పుడు తినాలి ఆకలైతే పస్తులు ఉండాలి. ఎదురు తిరిగితే తిండి పెట్టకుండా వేధిస్తారు. వృద్ధులు ఎవరు ప్రశ్నించిన భోజనం పెట్టకుండా చిత్రహింసలు పెడుతూ పరోక్ష పదజాలంతో తిడతారు. ఆశ్రమంలో నరసింహ వెంకటలక్ష్మి వీళ్ళు చెప్పిందే వేదం. పేరేమో మాతృశ్రీవృద్ధాశ్రమం లోపలేమో వృద్ధులపై పైసాచికంగా దాడి చేస్తూ అనందిస్తున్నారు. వృద్ధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వచ్చి విచారణ చేపట్టగా ఆశ్రమం సర్టిఫికెట్లు రికార్డులు ఏవి కూడా మైంటైన్ చేయకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఆశ్రమం లైసెన్స్ రెన్యువల్ కూడా చేయించుకోకుండా డొనేషన్లు వసూలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. వెంకటలక్ష్మి ని పనిచేస్తున్న వ్యక్తిగా కాకుండా థర్డ్ పర్సన్ గా ఆమెను పెట్టుకున్నట్టుగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నరసింహ వ్యక్తిత్వం చాలా వింతగా పైశాచికంగా ఎంతో మందిని వేధిస్తూ అందులోనే సంతోషం వెతుక్కునే విధంగా ఉంటుందని ఆగ్రహంతో ఉన్నారు. వెంటనే ఇందులో ఉన్న వృద్ధులందరినీ వేరొక ఆశ్రమానికి తరలించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com






# అక్రమ కేసులు పెట్టి శునకానందం పొందుతున్న వైఎస్ జగన్

- కమ్మ సేవ సమితి షాద్ నగర్ అధ్యక్షులు పాతూరి వెంకట్ రావు
- బాబు అరెస్ట్ కు వ్యతిరేకంగా పార్టీలకతీతంగా కదం తొక్కిన అభిమానులు
- కమ్మ సేవా సమితి నాయకుల నిరసనకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్ నగర్,విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శునకానందానికి నిదర్శనమని కమ్మ సేవా సమితి నగర్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ రావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో పార్టీలకు అతీతంగా అభిమానులు, నాయకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబుకు నేను సైతం సంఘీభావ ర్యాలీకి పిలుపునివ్వటంతో అన్నీ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, న్యాట్కో కార్మికులు, మహిళలు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ నుండి వందలాది మంది మేము సైతం అంటూ ప్లే కార్డులు చేతబూని జగన్ డౌన్ డౌన్, బాబు జిందాబాద్ వెంటనే విడుదల చేయాలి అంటూ మెయిన్ రోడ్డు ,చౌరస్తా, మండల పరిషత్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట రావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే జగన్ రెడ్డి చంద్రబాబుని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, ఇది సరైంది కాదని, చేతనైతే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలా అక్రమ కేసులు పెట్టి శునకానందం పొందుతున్నాడని, ఇకనైనా వెంటనే ఆయన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బక్కని నర్సింలు సంఘీభావం తెలిపారు. కమ్మ సేవా సమితి సభ్యులు పినపాక ప్రభాకర్, గుదే వసంత రావు, మలినేని శ్రీను, పాతూరి బ్రమ్మయ్య, పాతూరి సత్యనారాయణ, మక్కపాటి మల్లేశ్వరరావు, కంకల శ్రీను, సత్యనారాయణ, జొన్నలగడ్డ శ్రీను, నువ్వుల రమేష్, యడ్ల శ్రీను, కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు పాతూరి హైమామతి, పినపాక మంగా దేవి, పాతూరి ఇంద్రా దేవి, నువ్వుల రమాదేవి, నువ్వుల శ్రీలత, పాతూరి ఉదయ లక్ష్మి, మలినేని శివ కుమారి, పాతూరి స్వాతి, కుకుట్ల సుజాత, పాతూరి అరుణ, అంజలి, అనురాధ, మాక్కపాటి లక్ష్మి, గుదే రాణి, తెరాస నాయకులు యాదవాచారి, కానుగ అనంతయ్య, శ్రీశైలం గౌడ్, పాండురంగ రెడ్డి, శ్రీను, టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కార్మికులు అభిమానులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి దీక్ష ఓ డ్రామా

**తుంగ బాలు**



**ఓయూ,విశాలభారతి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేసిన దీక్షను ఓ డ్రామాగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అభివర్ణించారు. కిషన్ రెడ్డి దీక్ష చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిదేళ్లలో నిరుద్యోగిత విపరీతంగా పెరిగిపోయిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా దేశ నిరుద్యోగ యువత అన్ఎంప్లాయ్ మెంట్ డేగా సామాజిక మాధ్యమాల్లో ఎత్తిచూపిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా, రాష్ట్రంలో రెండు లక్షల ఇరవై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేయడం సూర్యునిపై ఉమ్మివేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు అడిగితే పకోడీలు వేసుకోమన్న మోడీ అహంకారంపై వ్యాఖ్యానించాలని సూచించారు. ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా యూనివర్సిటీలలో బోధన, బోధనేతర సిబ్బంది భర్తీని గవర్నర్ ద్వారా బీజేపీయే అడ్డుకుంటోందని ఆరోపించారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న గిరిజన విశ్వవిద్యాలయాన్ని తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రారంభించకుండా కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి బడుగు, బలహీనవర్గాలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రను ఆచరణలోకి తీసుకువచ్చారని దుయ్యబట్టారు. అయినా ఏనాడూ కిషన్ రెడ్డి స్పందించకపోవడం తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. భారత రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నాయకులను లక్ష్యంగా చేసుకుని కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. తొమ్మిదేళ్లలో దేశ యువత బాగుకోసం చేసిన ఒక మంచి పనిని చెప్పాలని సవాల్ చేశారు. కిషన్ రెడ్డికి, బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఉద్ఘాటించారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శం

**బిఆర్ఎస్ యువ నేత దారుపల్లి అనిల్**



**శేరిలింగంపల్లి ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరెక్కడా ఏ రాష్ట్రంలో లేవని హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ యువనేత దారుపల్లి అనిల్ అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమం, కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు దసరా కానుకగా మరో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మధ్యాహ్న భోజనం తరహాలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవని అది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ కే సాధ్యమన్నారు. గొప్ప మానవతావాది,మనసున్న నేత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం గర్వకారణమన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

- బీసీ ఐక్యవేదిక,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు
- చైర్మన్ భేరి రామచందర్ యాదవ్,ఆర్కే సాయన్న ముదిరాజ్.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బీసీ ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, భేరి రామచందర్ యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ లు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని మధ్యాహ్న భోజనములో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమలకు మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు నిర్బంధ విద్యను అమలు చేస్తుందని, స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ లతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్న విషయాన్ని వారికి గుర్తు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ పట్లోళ్ల శ్రీరామ్ యాదవ్, కుడుమూరు స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ గౌడ్, వార్డ్ మెంబర్ బబ్బాయి,వెంకట్ రెడ్డి బంటు రాములు, రఘురాములు యాదవ్, రాజు గౌడ్,శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్2023 సఫాయి మిత్ర సురక్ష

**ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్2023 "సఫాయి మిత్ర సురక్ష" కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC)మరియు బస్తీ దవాఖానకు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన "ఉచిత హెల్త్ క్యాంపు" ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు .ఈ హెల్త్ క్యాంప్ లో ఉచితంగా ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, SPO2, పరీక్షలతో పాటు దగ్గు, జలుబు, జ్వరం, నొప్పులు మొదలైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేసారు. ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, రక్త పరీక్షలు అవసరమైన వారు తప్పనిసరిగా UPHC, బస్తీ దవాఖాన సంప్రదించవలసిందిగా సూచించారు. వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అశ్రద్ధ వహించకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తిన తక్షణమే అందుకు తగిన పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, బచ్చ రాజు, అమర్ సింగ్,Dr ప్రతిభ, Dr భార్గవి, Dr హేమలత, సుజాత స్టాఫ్ నర్స్, చంద్రకళ, నర్సింహా, ఎన్విరార్నమెంట్ ఇంజనీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.





# సిద్ధి వినాయకా.. సీఎం కేసీఆర్ మనసు మార్చు స్వామి

- పటాన్ చెరు టిక్కెట్ పై పునరాలోచించి నీలం మధుకు కేటాయించాలి
- చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు ముదిరాజుల పాదయాత్ర
- సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి:** సిద్ధి వినాయకా..ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మార్చు స్వామి అంటూ ముదిరాజులు గణేశునికి ప్రార్థించారు. పటాన్ చెరు బీఆర్ఎస్ టికెట్ పై సిఎం కేసీఆర్ పునరాలోచించి..ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించే విధంగా చూడాలని సిద్ధి వినాయక స్వామిని వేడుకున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను ఆధ్వర్యంలో చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలని కోరుతూ చిట్కుల్ ముదిరాజ్ సంఘానికి చెందిన 30 మంది పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీను మాట్లాడుతూ పటాన్ చెరు టికెట్ విషయంలో కేసీఆర్ మనసు మారాలని వినాయకుడిని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ పై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా నిరంతరం ప్రజలలో ఉంటూ స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, బీఆర్ఎస్ పార్టీకి విధేయుడుగా పని చేస్తున్న నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు టికెట్ కేటాయించాలని కోరారు. 65 లక్షల జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క టికెట్ కేటాయించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని నీలం మధు ముదిరాజ్ కు టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, నర్సింలు, వెంకటేశ్, సంజీవ్, శ్రీను, స్వామి, శ్రీను, జంగయ్య, నరేష్, రాము, రాజు, విష్ణు, ప్రశాంత్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**మేడిపల్లి,విశాల భారతి:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం 26వ డివిజన్ కార్యాలయంలో కార్పోరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి. లబ్ధిదారులకు స్వయాన అందించడం జరిగింది. ఎస్ మాధవి కి రూ.40,000 వేలు ఎండి. ఇస్మాయిల్ కు రూ.18,000 వేలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అనారోగ్య బారిన పడి వేరు వేరు ప్రైవేట్ ఆస్పత్రిలలో చికిత్స తీసుకోవడం జరిగిందని వైద్య చికిత్స కోసం వారు ఖర్చు చేసిన మొత్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సీఎం సహాయ నిధి నుండి బాధితులకు చెక్కులు అందించినారు.వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్. మంత్రి మల్లారెడ్డి. మేయర్ జక్కా వెంకట్ రెడ్డి. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్. మరియు 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా వాశిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రముఖ బిల్డర్,సంఘ సేవకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకను ఆయన అభిమానులు,నాయకులు శుక్రవారం మదీనాగూడలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ నాయకులు గుర్ల తిరుమలేష్, బాబామోహన్ మల్లేష్,పల్లపు యాదయ్య,కంది జ్ఞానేశ్వర్ ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాలతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, రాజకీయంగా ఉన్నత స్థానంలో చేరుకొని, ప్రజలకు మరింత విస్తృతంగా సేవచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు,స్నేహితులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు అండగా బీసీలు.. మురళీమోహన్ రాజు

హైదరాబాద్,విశాల భారతి: భట్రాజు కులానికి మొట్ట మొదటిగా రాష్ట్రస్థాయిలో విలువలతో కూడిన గుర్తింపును ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని తెలుగుదేశం పార్టీ భట్రాజు సాధికార సమితి జిల్లా కన్వీనర్ కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నియోజకవర్గ పరిధిలో ఇంటింటికీ బి.సి.భరోసా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుల అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 15 కోట్లు రూపాయలు నిధులు కేటాయించి, సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. మొదటి విడత మానిఫెస్టోని ప్రతి ఒక్క భట్రాజు కుటుంబానికి చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో భట్రాజు సాధికార సమితి నాయకులు ఓంకారం వెంకటేశ్వరరాజు, కప్పా శ్రీనివాసరాజు, నన్నయ భట్టు శ్రావణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయభేరిని విజయవంతం చేయండి

- 'ఇబ్రహీంపట్నంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే'
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుక్కుగూడలో 17న జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. విజయభేరి సభకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ఖర్గే హాజరవుతున్నట్టు తెలిపారు. సభకు 10లక్షల మంది జనాలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. విజయభేరి సభతో బీఆర్ఎస్ నేతలకు వణుకుపుట్టడం ఖాయమన్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరు క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌కు చెందిన పలువురు శాలివాహన కులస్తులు రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నంలో గెలిచేది కాంగ్రెస్సేనన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌కు అనుకూలమైన వాతావరణం కన్పిస్తోందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని.. కుల వృత్తులను ఆదుకుంటామని తెలియజేశారు..తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగిస్తోందని, అవినీతికి, అరాచకాలకు, భూకబ్జాలకు మారుపేరుగా బీఆర్ఎస్ నిలిచిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు తరిమికొట్టడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్లను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జెడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, టి.పీసీసీ కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, మంఖాలదాసు, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొత్తకుర్మ కుమార్, శంకర్, రాజునాయక్, హనుమా న్‌నాయక్, దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రజకులకు చెరువులపై హక్కును కల్పించాలి

**హైదరాబాద్,విశాలభారతి:** రజకులకు చెరువులపై హక్కులను కల్పించాలని రజక ఫిషర్మన్ రాష్ట్ర సొసైటీ డిమాండ్ చేసింది. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రజక ఫిషర్మెన్ సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సొసైటీ చైర్మన్ ఆమనగంటి సైదులు,కోన్నే సంపత్, పెద్దాపురం కుమారస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రజకులను గుర్తిస్తూ జీవో నెంబర్ 343ను విడుదల చేసిందని ఆ జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు రాష్ట్ర మత్స్య శాఖ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు రాజీవ్ కుమార్, ఆంజనేయులు,మనోహర్, నెరెళ్ల కుమార్, యాదయ్య, అక్కెనపల్లి కృష్ణ, నాగరాజు, శశి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా స్థాయి ఆటల పోటీలకు అంజిరెడ్డి స్కూల్

**పోటీలకు ఎంపికైన విద్యార్థులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జోన్ స్థాయి కోకో వాలీబాల్ ఆటల పోటీలలో శేరిలింగంపల్లి,మదీనాగూడ లోని కల్లెం అంజిరెడ్డి స్కూల్ విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కిందని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రంగారెడ్డి జిల్లా స్థాయిలో లింగంపల్లి జోన్ స్థాయి తరపునుండి వివిధ ఆటల పోటీలకు 28 మంది క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందన్నారు.అందులో కోకో,వాలీబాల్,పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు.క్రీడల ద్వారానే విద్యార్థులు తమ ప్రతిభా,పాటవాలు వెలికి వస్తాయన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ శారీరక ఆరోగ్యంతో పాటు క్రీడలలో రాణించి,దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయురాలు వాహిని,శిక్షకులు శేఖర్,శ్రావణ్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 18 నుండి గణేష్ గడ్డ

# సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలు, రథోత్సవం, లడ్డు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయం ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, ఎంపీటీసీ రాజు, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.





## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల

# మోటార్ల ప్రారంభం కేవలం ఎన్నికల స్టంటే

- **షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది.**
- **లక్ష్మీదేవిపల్లి కోసం ఎకర భూమి, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.**
- **కేసీఆర్ వద్దకు అపాయింట్మెంట్ ఇప్పించాలంటూ బిజెపి డిమాండ్**
- **షాద్ నగర్ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్య**

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని చేసిన హామీలన్నీ ఇప్పుడు దండగేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్య లు విమర్శించారు. శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తో కలిసి తాము కూడా ఉద్యమంలో పాల్గొన్నామని ఆ సమయంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం లక్ష్మీదేవిపల్లి హామీ ఇచ్చారని ఇప్పుడు ఆ హామీ నెరవేరలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మోటార్లను ప్రారంభించడానికి వస్తుండటం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటివరకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా రేపు ప్రారంభించనున్న నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన, ఉదండాపూర్ రిజర్వాయర్ల పనులు పూర్తి కాలేదని, బిందెడు నీళ్లు రావని, ఎకరా పొలం పారదని ఎద్దేవా చేశారు. 2015లో రీడిజైన్ పేరిట లక్ష్మీదేవిపల్లి తదితర రిజర్వాయర్లను నిర్మించేందుకు ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయలతో పథకాన్ని రూపొందించారని చివరకు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కథను ముగించేసారని అన్నారు. అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశామని చెబుతున్న ప్రభుత్వం షాద్ నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం కనీసం ఒక ఎకరా భూమిని కేటాయించలేదని, ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మోటార్లను ప్రారంభిస్తున్నారని అన్నారు. లక్ష్మీదేవి పల్లి విషయంలో అన్యాయం చేశారని ముఖ్యమంత్రి కేసీఆర్ కు కళ్లకు కట్టినట్లు జరిగిన మోసాన్ని వివరిస్తామని ఈ జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి లేదా స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ చొరవ చూపి అఖిలపక్షాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ తో అపాయింట్మెంట్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యకు బహిరంగ లేఖ విడుదల చేశారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని ప్రచారం చేసి రెండుసార్లు గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. భవిష్యత్తులో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును నిర్మించే అవకాశం లేదని నియోజకవర్గ ప్రజలు ఘోరంగా మోసపోయారని ఈ సందర్భంగా సమావేశంలో వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ ప్రణీత్ రెడ్డి, చెట్ల వెంకటేష్, రిషికేష్, శివకుమార్, శ్యాంసుందర్, గజ్జల ప్రవీణ్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 41వ శ్రావణ మాస అఖండ దీపారాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మఠంశేఖరయ్య స్వామి తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని రావిర్యాల గ్రామానికి చెందిన తల్లూరు లక్ష్మయ్య దంపతులు పాల్గొని నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణోత్సవానికి మండలంతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, ఎంపీటీసీ దిద్దెల లక్ష్మమ్మ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం, ఎన్నారై గోగు వెంకట్ నారాయణ రెడ్డి, మన్మథ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 'మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు'







**తుర్కయంజాల్, విశాలభారతి:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు 'నాయి దిశ' ప్రాజెక్టు తోడ్పాటునందిస్తుందని ఎయిర్ వాటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు అర్చితాభట్టాచార్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని షైన్ ఎన్జీవో బిల్డింగ్‌లో 'నాయి దిశ' ప్రాజెక్ట్ లోగోను ఆవిష్కరించి, శిక్షణాతరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్చితాభట్టాచార్య మాట్లాడుతూ షైన్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్య నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాయి దిశ ప్రాజెక్టులో భాగంగా బ్యూటీషియన్, కుట్టుమిషన్, కంప్యూటర్ విద్యను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. షైన్ సంస్థ ఫౌండర్ డా.పరమేశ్వరి మాట్లాడుతూ నాయి దిశ ప్రాజెక్టులో అనేక మంది శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న 40మంది సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జయరామన్, నాగబాబు, సందీప్, కడియాల వెంకట్, మనీష్ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ పంచాయతీ గా కేశంపేట ఎంపిక

షాద్ నగర్,విశాలభారతి: స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా నిర్వహించిన పాయింట్ల ఎంపికలో షాద్ నగర్ నియోజకవర్గం "కేశంపేట గ్రామ పంచాయతీ" జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎంపిక అయ్యింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ తిరుమల రావు, జెడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ యాదవ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా చైర్ పర్సన్ తాండ్ర విశాల రెడ్డి చేతుల మీదుగా అవార్డును గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విద్యావతి లు అందుకున్నారు. కేశంపేట గ్రామం జిల్లా ఉత్తమ పంచాయతీ గా ఎంపిక కావడం కోసం దోహద పడ్డ గ్రామ ప్రజలకు, ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏపీఓ అజీజ్ లకు సర్పంచ్ వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 'శివసాయినగర్ అభివృద్ధికి కృషి'



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శివ సాయి నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడి వంగూరి మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. గురువారం రోజున శివసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంగూరి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కాలనీ డెవలప్‌మెంట్ కోసం తన సాయశక్తులా కృషి చేస్తానన్నారు. అధికారులను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.